# డాక్టర్ తులసీ శ్రీనివాస్

ఎ. శైలజా బాలకేశవులు



"నాన్నా!"

"ఏం తులసీ!"

"నేను యుద్ధ విభాగంలో డాక్టరుగా పని చేయడానికి అప్లయ్ చేశాను. ఈరోజు సెలెక్షన్ వచ్చింది నాన్నా!"

"యుద్ధానికా? మమ్మల్నెంచేసి పోదామనుకున్నావమ్మా! ఈ వయసులో మమ్మల్ని వదలి వెళ్ళితే మా జీవితాలేం కావాలి" అన్నాడు అతి భయంతో చంద్రశేఖర్.

"నా కిక్కడేముంది నాన్నా! నా భర్త యుద్ధంలో ఉన్నాడు. దేశంమీద కొచ్చిన ఉపద్రవాన్ని పారద్రోలడానికి కృషి చేస్తున్నాడు. నేను కూడ అక్కడికే వెళ్తాను" అన్నది తులసి.

"ఇంతకాలం నుంచి నిన్ను గురించి ఆలోచించనివాడి దగ్గర కేమని వెళ్తావమ్మా! ఇంత ఆప్యాయంగా చూచే మేమంతా ఏమైపోయాము?"

"ఉన్నారు నాన్నా. మీ రంతా వున్నారు! మీ పట్టుదలల కోసం నా జీవితాన్ని బలిపెట్ట దలచారు మీరు. మీ రెందుకని నన్ను నా భర్త వద్దకు పంపలేదు? అది మీ ప్రతిష్టకు భంగకరం. ఇంతవరకు మిమ్మల్ని ధిక్కరించి నేనే అక్కడికి వెళ్ళలేక పోయాను. కాని యిప్పుడొక నిశ్చయాని కొచ్చాను నా సోదరులకు సేవచేసే అవకాశం యిప్పుడు నాకు లభించింది. యుద్ధరంగంలో ఉన్న నాభర్తను నేను వెతుక్కుంటాను. విజ్ఞానవంతుడైన నా భర్త నన్ను క్షమించి ఆదరించకపోడు. నాలో తప్పులేదని వారికి తెలుసు" అన్నది తులసి.

"ఇన్నాళ్ళు పెంచి విద్యాబుద్ధులు చెప్పించిన మేము నీకు అపకారాన్ని చేసేవాండ్లమా తులసీ?"

"తల్లిదండ్రులుగా మీమీద నాకు ప్రేమ లేదా నాన్నా? వుంది. కానీ నేను హిందూ స్త్రీని నా భర్తతో జీవించడం నా ధర్మం కాదా? నా దేశరక్షణకు తోడ్పడటం నా కర్తవ్యం కాదా నాన్నా? ఒకేసారి రెండు అవకాశాలు కలిగాయి. అందువల్ల నన్ను వెళ్ళనివ్వండి. నేను తిరిగి రావడమంటూవుంటేనా భర్త తోటే తిరిగివస్తాను, ఇకపోతే దేశరక్షణ హోమంలో ఒక సమిధగా ఆహుతి ఔతాను' అనుజ్ఞ ఇవ్వండి నాన్నా." అంటూ తులసి తండ్రి పాదాలను కన్నుల కద్దుకున్నది. తాను చేసిన తప్పును అప్పటికి గ్రహించిన చంద్రశేఖర్ పశ్చాత్తప్తుడైనాడు,

"వెళ్ళిరా తల్లీ! నీ భర్తను త్వరలోనే కలుసుకో. మీ కోసం అహర్నిశలు ఎదురు చూసే ఈముసలితండ్రిని మరచిపోకమ్మా" అంటూ ఆశీర్వదించాడు చంద్రశేఖర్ కన్నీళ్ళతో.

యుద్ధమేఘాలు దేశాన్ని క్రమ్ముకున్నాయ్. యుద్ధం ముమ్మరంగా సాగిపోతున్న రోజులు. తులసి యుద్ధరంగానికి దగ్గరగా నున్న హాస్పిటల్లో డాక్టరుగా పని చేస్తున్నది. అంతకు కొద్ది దూరంలోని హాస్పిటల్‌లో పని చేస్తున్నాడు డాక్టరు శ్రీనివాస్.

తన భర్త ఉనికినిగూర్చి కనుగొనడం కోసం తులసి చాలా ప్రయత్నం చేసింది. కాని అత డెక్కడ వున్నాడో తెలిసికొనలేక పోయింది. శ్రీరామ్ తన పేరును శ్రీనివాస్‌గా సమోదు చేయించుకున్నాడు. ఆ కారణం వల్లనే తులసి అతని అడ్రసు కనిపెట్టజాలక పోయింది.

యుద్ధంలో తీవ్రంగా గాయపడిన సిపాయిలు శ్రీనివాస్ సౌజన్యంతో సగం బాధ తగ్గినట్లు భావించేవారు. శ్రీనివాస్ అంటే అందరికీ ప్రేమే.

హఠాత్తుగా ఆరోజు డాక్టరు శ్రీనివాస్‌కు అగ్రశ్రేణి లెఫ్టినెంట్ వద్ద నుండి వైర్‌లెస్ వార్త వచ్చింది. శత్రు దాడికి ఇరవై అయిదు మంది తీవ్రంగా గాయపడ్డారనీ. వారిని ఉంచడానికి తగిన వసతులు ఏర్పాటు చేయవలసిందనీ, శత్రు విమానాలు తిరిగి దాడి చేయకుండ గలందులకు గాను వారిని రహస్య మార్గాన పంపుతున్నట్లు కూడ రహస్య లిపిలో వ్రాశారు.

డాక్టర్ శ్రీనివాస్ త్వరంత్వరగా కావలసిన సదుపాయాలు చేశాడు. సాయంత్రం ఐదు గంటలయ్యే సరికి అడవి మధ్యనుండి స్ట్రెచ్చర్లను మోసుకొని వచ్చారు సైనికులు. గాయపడిన వారూ, మోసుకొచ్చిన వారూ మొత్తం ఒకవంద మంది. స్ట్రెచ్చర్లు నేరుగా తెచ్చి హాస్పిటల్ ముందు దింపారు.

స్ట్రెచ్చర్లు దింపగానే వారి నాయకుడు ఫైర్ అన్నాడు. పండుకొనిన వారూ, మోసుకొచ్చిన వారూ కలసి తుపాకులు బారులుచేసి నాలు రౌండ్లు కాల్చడం జరిగిపోయింది. ఒక క్షణంలో బయట నిలబడి వున్న డాక్టరు శ్రీనివాస్ తనవద్ద నున్న పిస్తోలుతో వారి నాయకుణ్ణి గురి చూసి కాల్చాడు. కాని ఒక శత్రు సైనికుని గుండు దెబ్బకు శ్రీనివాస్‌కు బలమైన గాయాలు తగిలాయి. శ్రీనివాస్ దెబ్బకు శత్రు నాయకుడు మరణించాడు

ఆ మోసాన్ని గ్రహించిన సైనికులు శత్రువును ఎక్కడికక్కడ తరిమివేశారు

బలమైన గాయాలు తిన్న శ్రీనివాస్‌ని క్వార్టర్స్ హాస్పిటలుకు విమానం మీద చేర్చారు సైనికాధికారులు.

స్పృహ లేకుండా పడివున్న డాక్టరుకు ఆపరేషన్ జరిగింది. అతని కండ్లకు కట్టు కట్టి వేశారు. ఆ కట్టు పదిహేను దినాలకుగాని విప్పరు.

ఆ రోజు రాత్రి డ్యూటీ తులసిది. దెబ్బ తినిన డాక్టరునుగూర్చి చాలా విన్నది తులసి. జాగ్రత్తగా వుండవలసిన కేసవటం మూలంగా స్వయంగా మందివ్వాలనుకొన్నది.

సిరంజిలోకి మందెక్కించి శ్రీనివాస్ బెడ్ వద్దకు వెళ్ళింది. సూదిని భుజంలోనికి గుచ్చగానే స్పృహలోనే వున్న డాక్టరు "అబ్బా" అన్నాడు.

డాక్టరు తెలుగువాడని గ్రహించింది తులసి

ఆ హృదయంలో కొంత ఆత్మీయత ఎక్కువైంది.

తన భర్త శ్రీరామ్ ఎక్కడ, ఎట్లా గున్నాడో ? మూడు దినాలు మాత్రం అతనితో కలసి వుంది తాను అతన్ని తాను గుర్తించగలుగుతుందా ?

"మీరు తెలుగువారా డాక్టర్ !" తెలుగులో ప్రశ్నించింది ఆమె అంతదూర ప్రదేశంలో అంతటి అపాయకర స్థితిలో తనను ఒక తెలుగు స్త్రీ తన మాతృభాషలో పలకరించడం ఆశ్చర్యాన్నేగాక ఆనందాన్ని కూడ కల్గించింది శ్రీనివాస్‌కి. "ఈ ప్రదేశంలో నా భాష వినడం నాకెంతో బలాన్నిచ్చింది. ఈ అపాయకరస్థితిలో నీవు నా కెంతో ఆప్తురాలివిగా భావిస్తున్నాను నర్స్" అన్నాడు శ్రీనివాస్.

"వెలుగు చూడలేని ఈ డాక్టరుకు కొంత ఆప్యాయంగా సహాయ పడతావా నర్స్. నేను ఎవ్వరూ లేని వాడ్ని" అన్నాడు శ్రీనివాస్ తిరిగి ఉద్వేగంగా

"డాక్టర్ మీకు నా సేవా సహకారాలు తప్పక ఉంటాయి. ఈ ప్రాంతంలో నా మాతృభాష వినడమే నా కానందం. మీకు ఆపరేషన్ బాగా జరిగింది. తప్పక మీకు కన్నులు వస్తాయి. ఆందోళన అవసరం లేదు" అన్నది తులసి.

"ఆపరేషన్ మీరు చూశారా నర్స్."

"చూశాను డాక్టర్ ; మీకేం భయంలేదు" అన్నది తులసి

అతని పెదవుల మీద మందహాసం విరిసింది.

"నేను భయపడటం మరణానికి కాదు; గుడ్డితనమంటే నాకు భయంగా వుంది. జీవితాన్ని ఊహిస్తేనే నాకు భయం కల్గుతున్నది" అన్నాడు శ్రీనివాస్.

"మీలాంటి సహృదయులకు అలాంటి విపత్తు జరగదు డాక్టర్ !"

'నేను సహృదయుడ్నా,' అతని హృదయంలో తులసి మెదిలింది. ఆ హృదయం ఆక్రోశించింది. తాను సహృదయుడా ? తాను తులసి కెంత అన్యాయం చేశాడు.

"నేను కాదు నర్స్ .... కాదు, కానేకాదు. నా హృదయం పాషాణం " అన్నాడు ఆవేశంగా డాక్టర్ శ్రీనివాస్.

"ఈ సమయంలో మీకు రెస్ట్ అవసరం. పడుకొనండి డాక్టర్ ; వస్తాను" అన్నది తులసి అతని ఆవేశాన్ని గమనించి.

"నా సోదరులకైనా సేవ చేద్దామని వచ్చాను. కాని భగవంతుడు దాన్నిగూడ నా వల్ల జరగనివ్వలేదు నేను చేసిన అపరాధానికి ఫలితం యిది." అంటూ మూలిగాడు శ్రీనివాస్ అతి వేదనతో.

"రోజులన్నీ ఒక్క విధంగా వుండవు. కష్టం కొంత, సుఖం కొంత. గడచినగాథలు త్రవ్వి కొని మనస్సు పాడుచేసికోకండి

# వత్సరోత్సాహం

— నాగభైరవ కోటేశ్వరరావు

## 2. విభవ

వైభవం వ్యక్తిపరం కాకూడదు
వైభవం శక్తిప్రదం కాకూడదు
వైభవం జాతిపరం కావాలి
వైభవం నీతిపరం కావాలి -
ఈ వ్యవస్థలో విభవం ఏ యొక్కనికో
ఉన్నది
సామాన్యుని నెత్తురునూ మాంసాన్ని
తెగతిన్నది

ఆ వైభవ మిపుడు వద్దు
అతిశయాల కిటుల రద్దు

మనిషికీ, మనిషిలోని
మనసుకూ, మనసులోని
మమతకూ, మమత తెచ్చు
సమతకూ కావాలోయ్
కావాలోయ్ నవ విభవం

అదే మనం చేరాలను భవనం
అదే మనం కోరుకొనే విభవం

డాక్టర్ :" అంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయింది తులసి.

"ఆ కన్పించని భర్త కోసం ఎన్నాళ్ళు బెంగపెట్టుకొని కనిపెట్టుకుంటావు తులసీ?" అన్నాడు డాక్టర్ ఆనంద్ మధ్యాహ్నం విరామ సమయంలో.

"ఎన్నాళ్ళయినా కనిపెట్టుకుంటాను. జీవితాంతం కనిపెట్టుకొని ఉండగలను కూడ. నాకోసం వారు దేశాలపాలైనారు వారికొరకు నా జీవితాన్ని వెచ్చించలేనా డాక్టర్ ?" ఎదురు ప్రశ్న వేసింది తులసి

"సుఖమయం చేసికొనవలసిన జీవితాలను ఈ విధంగా వ్యర్థం చేసుకోవడం కొరకేనా మనం పుట్టింది తులసి. బ్రతికినన్నాళ్ళు సుఖపడాలి గాని ?" అన్నాడు డాక్టర్ ఆనంద్.

"అది భారతీయ ధర్మంకాదు. పాశ్చాత్య వాసనలు జీర్ణించిపోయిన మీబోటి వారి ఊహలు. నేను హిందూ స్త్రీని" అన్నది తులసి నిర్మొగమాటంగా.

"నిన్ను నేను ప్రేమిస్తున్నాను తులసి. జీవితాన్నిలా వదలి నిర్లిప్తంగా ఉండటం నీవంటి సౌందర్యవతికి తగదు. జీవన మాధుర్యాన్ని చవిచూడని జీవితం నిష్ఫలం,"

"ప్రేమించటమనేది ఒక్కసారే జరుగుతుంది డాక్టర్. తరువాత మన మనసునే ఈ ప్రేమలన్నీ కామానికి మారు పేర్లు."

"ఈ వేదాంతాలన్నీ నాకు తెలియవు తులసీ. ఆహారం నిద్రలవలె కామంకూడ మానవుడికి ప్రకృతి ధర్మమైంది. దాన్ని బలవంతంగా కట్టుబాటు చేయడం ప్రకృతికి విరుద్ధమైంది."

"జీవితంలో చివరకు మిగిలేది ఈ వేదాంతమే. అనివార్యస్థితులలో ఆత్మతృప్తి నివ్వగలిగి మానవుడ్ని అధఃపతనం నుంచి తప్పించ గలేది కూడా ఈ వేదాంతమే. దాన్ని త్రోసివేసి వెర్రిసిద్ధాంతాలను అవలంబించడం మన దౌర్బల్యానికి మాత్రమే చిహ్నం."

"ఏమైనా నీమీద ప్రేమను వదులుకొనేది లేదు తులసీ; నీవు నాదానివి కాకతప్పదు. మన మిద్దరం వివాహం చేసుకొందాము" అన్నాడు డాక్టర్ ఆనంద్. అతనిలో ఆవేశం అవధులు దాటింది. డాక్టర్ ; మనం చదువుకొన్నవాళ్ళం. అనవసర ఆవేశాలు అనర్థదాయకాలు. నేను వివాహితనైన హిందూస్త్రీని. ఏ భారతీయ స్త్రీ అటువంటి నైచ్యానికి ఒడిగట్టదు."

"అయితే నీ అభిప్రాయం విపులంగా చెప్పివెయ్యి తులసీ ?"

"చెప్పేదేముంది డాక్టర్ ; నా భర్త కొరకు నే నెంతకాలమైనా నిరీక్షిస్తాను. అంతకాలం నా సోదరులకు సేవ చేస్తూ గడుపుతాను అంతే ఇక నా ప్రస్తావన వదలివెయ్యండి."

"తులసీ ; నీకు తెలియ జెప్తున్నాను. ఇక్కడ బలవంతంగా నిన్ను అనుభవించితే నాకు అడ్డంవచ్చేవారు లేరు. కాని బలవంతం నా కిష్టంలేదు. నీ మనసు మార్చుకో. ఏ నాటికైనా నీవు నాదానివి కాక తప్పదు." అన్నాడు కోపంగా డాక్టర్ ఆనంద్.

"ఇతర స్త్రీలనీ విధంగా అవమానించడం నీ రక్తంలో జీర్ణించిన లోపం. నీ బెదిరింపులకు భయం చెందడానికి నేను పసిపిల్లను కాదు. నీలోని కామాంధత మంచి చెడులను తెలిసికోని స్థితికి నిన్ను కొని వచ్చింది. నా నీడను కూడ నీవు ముట్టుకో లేవు" అంటూ చరచరా లేచి బయటకు వచ్చింది తులసి.

"శ్రీనివాస్ వద్దకు వెళ్ళితే కొంచంసేపు కూర్చోవచ్చు మాట్లాడుతూ. అతడు జీవితంలో దెబ్బతినిన సహృదయుడు. తెలుగు మనిషి కన్పించే సరికి అతనికిఎంతో ఆప్తులు దొరికి నట్లున్నది. తనకు కూడ అట్లాగే వున్నది. పాపం అతనికి కండ్లు వస్తాయో రావో ?" అనుకుంటూ అతని బెడ్ వైపు నడిచింది

"ఎట్లాగున్నది డాక్టరుగారూ !" తులసి ప్రశ్నించింది,

"మీరు వస్తారని ఎదురు చూశాను. కాని మీకెన్ని పనులు మిమ్మల్ని డిస్టర్బ్ చేయ దలచలేదు. నాకు ఒక లెటర్ వ్రాసి

పెట్టండి నర్స్. ఈ స్థితిలోనన్నా నా విషయం నా వారికితెలియపర్చడం నాబాధ్యత కాదా ?"

"మీ నాన్నగారికి వ్రాయాలా డాక్టర్ వ్రాసి పెడతాను."

"కాదునర్స్. జాబు నా భార్యకు వ్రాయాలి. నేను చాలా దుర్మార్గుణ్ని. మా తండ్రి పట్టుదలకోసం నాభార్యకు అన్యాయం చేశాను. ఆమె ఉసురు తగిలే ఈనాడు నాకీ కష్టాలు ప్రాప్తించినయ్. కండ్లులేని చీకటి జీవితం ప్రారంభించాను. చివరకు ఈ ఈ ప్రాంతానికి వచ్చేటపుడు కూడా ఆమెకు చెప్పలేదు, నా ఉనికి కూడా ఆమెకు తెలియదు. నా కొరకు ఆమె తప్పక ఎదురు చూస్తూ ఉంటుంది."

తనకు పోలి వున్నదీవిషయం మూడు రోజులు మాత్రమే తాను భర్తతో కలిసి ఉన్నది. ఇతను శ్రీనివాస్, తన భర్త శ్రీరామ్ ఈతని భార్య తనవంటి నిర్భాగ్యురాలే. ఈ జాబు చూసుకుంటే ఆమె కొంత ఊరట చెందవచ్చు. ఆలోచిస్తూ ఊరుకున్నది తులసి.

"మీరుఏమిటో ఆలోచిస్తున్నారు. భార్యాభర్తల మధ్య జాబు వ్రాయమనడం తప్పుగ తోస్తే క్షమించండి. నేను నిస్సహాయుణ్ని అన్నాడు" శ్రీనివాస్ బాధగా.

"లేదు డాక్టర్ ! ఈ స్థితిలో మీ వంటి వారికి సహాయపడితే భగవంతుడు నా బోటి దాన్ని చల్లని చూపు చూస్తాడు ఏవో వెనుకటి విషయాలు జ్ఞప్తికి వస్తే ఆలోచిస్తున్నాను. మానవుడు పొరపాటు చేయడం సహజం. ఆలస్యంగానైనా ఆ తప్పును గ్రహించడం సహృదయుల లక్షణం డాక్టర్."

"ఏమో నర్స్. నా తప్పిదం చిన్నదికాదు నా భార్యను వదలి నాల్గు సంవత్సరాలైనది. ఆమె చదువుకున్నది. నా ప్రవర్తన ఆమె పట్ల కఠినమైనదే. ఆమె ఆలోచన లెట్లాగున్నవో నాలోని ఈ ఒక్క ఆశా ఫలించకపోతే నా కిక...." మాట్లాడలేకపోయాడు. డాక్టర్ శ్రీనివాస్ అతని కంఠం గద్గదమైంది.

"విచార పడకండి డాక్టర్ ! సుఖదుఃఖాలు మానవులకు సహజం. ఆ రెంటి మిశ్రమమే జీవితం, మబ్బులు విడవడితే చంద్రుడు ప్రకాశిస్తాడు. 'కష్టపడిన జీవితం సుఖాన్ని పొందుతుంది" అన్నది తులసి.

"నా తులసి నా జీవితానికి జ్యోతి అవుతుందను కున్నాను. ఆమెను చూడటానికి చివరకు కన్నులుకూడా లేకుండాపోయినయ్. ఆమెను చూడటానికి ప్రస్తుతం నా హృదయం మాత్రం మిగిలింది." అన్నాడు డాక్టర్ నిర్వేదంతో.

"ఇతని భార్యపేరు తులసా." ఆమె శరీరంపై చిరుచెమటలు పోసినయ్. ఆమె ఉద్విగ్నమయింది.

"డాక్టర్. ఇంతకూ తమ పేరు శ్రీనివాస్

## నిజమైన ఉగాది !

—"వై వియల్యన్"

ఏడాది కో సారి
ఏరువాకలా;
ఎదనిండ మధుమాస
మృదుహాసాల్ని నించుకుని,
నిండారు సౌరుతో
తరలి వచ్చింది ఉగాది !
తేనె వాకలా !
తీయ స్రోతస్సులా !
ఎన్ని ఉగాదులు;
ఎన్ని ఉషస్సులు;
మరెన్ని "మరీచికలు' కలిసి
మరుభూమిగా మారిన
మనిషిలో, మనసులో
జీవసుధలు చిలికిస్తాయి ?
శాంతి కథలు పలికిస్తాయి ?
ఎప్పుడైనా కానీ;
కన్నులే కాయలు కాయనీ;
అన్ని రోజులు అలత నెరుగును !
కలత తెలియదు !
కల్లకపటాలు కరిగిపోయి;
ఎల్లలన్నీ తొలిగిపోయి ;
ఎల్లవారలు అన్నదమ్ములరీతిఁ
సమ్మతించురోజే నాకుగాది !
అదే నాకు నిజమైన "ఆనందఉగాది!"

యేనా ?" అన్నది తులసి.

"కాదు. నా పేరు శ్రీరామ్. ఇపుడు శ్రీనివాస్ మాత్రమే. కళ్ళు వదలిన తర్వాత నా హృదయంలో తులసి మాత్రమే మిగిలింది.

మీ భార్య చాలా అదృష్టవంతురాలు డాక్టర్ ! మీ హృదయంలో ఇంతగా చోటు సంపాదించుకొన్న ఆమె....

"ఆమె నన్ను క్షమిస్తుందా నర్స్. ఈ అంధుడితో సహచర్యానికి ఆమె యిష్టపడుతుందని నేననుకోను హృదయపూర్వకంగా ఆమె క్షమిస్తే చాలు నాకు."

తను వచ్చి ఈ సైన్యంలో పని చేస్తున్నానంటే తన భర్త అపార్థం చేసుకోవచ్చు. ఈ స్థితిలో తన్ను గూర్చి తెలుపుకోవడం సబబుకాదు. అతను పడకనుంచి లేచినదాకా ఉండి తర్వాత యింటికి వెళ్ళడానికి నిశ్చయించుకుంది తులసి.

"డాక్టర్ ! కవరు తెప్పించి జాబు రేపు వ్రాస్తాను."

"వెళ్ళిరండి నర్స్, తప్పక నా తులసికి రేపు జాబు వ్రాసిపెట్టండి."

మర్నాడు ఉదయం...."

"తులసీ ! నీ నిర్ణయం మార్చుకోలేవా ? నా ఆశలన్నీ ఇలాగ నేలపాలు చేస్తావా ?" డాక్టర్ ఆనంద్ అన్నాడు.

"ఆశలు పేర్చుకుంటే పెరుగుతాయి డాక్టర్. వాటిని హద్దుల్లో పెట్టుకోవడం లోనే ఉంది గొప్పతనం"

"నా ప్రేమ చివరకు ద్వేషంగా మారి నే రాక్షసుడుగా మార్పు జెందుతే ధ్యత నాది కాదు తులసి ఆలోచించి ఒక నిర్ణయానికి రావడం మంచిది "

"ఇక ఆ విషయాన్ని గూర్చి ఎత్తకండి డాక్టర్. నాకు చావంటే భయం లేదు కాని నా ధర్మాన్ని విస్మరించను. విజ్ఞానాన్ని పొందిన మీరే పశు వాంఛలకు లోపడటం ప్రమాదం. అది మన వృత్తికే కళంకాన్ని ఆపాదిస్తుంది. నాకు భర్త వున్నాడు. నా భర్త నాకు కన్పించాడు'

"ఏమిటి తులసీ ! భర్త కనిపించాడా ? ఎవరా భాగ్య హీనుడు ?" అన్నాడు ఆనంద్ వ్యంగంగా.

తులసి మొఖం కోపంతో ఎర్రబడింది. ఆవేశంతో అపశమైంది ఆమె

"ఆపండి మీ ప్రేలాపన. వారిని ఏమన్నా అనడానికి వారి నీడనైనా స్పృశించడానికి కూడా మీకు అర్హతలేదు." అన్నదికోపంగా తులసి.

అతడు అదృష్ట హీనుడు కాబట్టే ఇక్కడ నీకు కన్పించాడు." అన్నాడు తులసిని రెచ్చగొడుతూ ఆనంద్.

"కాదు వారు అదృష్టవంతులు కాబట్టే ఈ స్థితిలో నే నున్న వద్దకు చేరగలిగారు. వారు నీ కంటే పేరు కలిగిన పెద్ద హోదాలో వున్న డాక్టరు శ్రీనివాస్."

శ్రీనివాస్ పేరు వినగానే ఆనంద్ బొమలు ముడిపడినయ్ తనకంటే వెంతో వెనుక సైన్యంలో చేరిన శ్రీనివాస్ అతి త్వరితంగా తనకంటే ఎక్కువ రాంక్ కు వెళ్ళిపోయాడు. అతనివల్లే తన ప్రమోషన్ ఆటంకపరచబడింది. తిరిగి తన చేతిలో పడబోయే తులసిని తనకు కాకుండా చేశాడు అతన్ని ఏదో విధంగా మట్టుపెట్టాలి. కాదు, తులసి తనకిక దక్కదు అతని అంధత్వం అట్లాగే వుండాలి తన్ను కాదన్న తులసి ఆ గ్రుడ్డి భర్తను పెట్టుకొని ఆ విధంగానే జీవితాంతం దుఃఖపడాలి.

ఈ ఆలోచన ఆనంద్ రాక్షసహృదయాని కొకింత తెరపి నిచ్చింది. దాన్ని మరునాడే అమలుచేయ నిశ్చయించాడు.

అక్కడికి సుమారు నలభై మైళ్ళలో హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ వుంది. అక్కడి పని రద్దీ ఎక్కువగా వుండడంతో ఒక డాక్టర్ను పంపమని వైర్ లెస్ ఆర్డరు వచ్చింది డాక్టర్

ఆనంద్‌కు అంతకుముందే.

అతనిలో పైశాచికతత్వం తాండవించింది. అతడు తులసికి ఆర్డర్సు యిచ్చి, హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్‌కు వెళ్ళమన్నాడు.

తులసికు తన భర్తతో మాట్లాడే వ్యవధి లేదు. అక్కడికి వెళ్ళితే తన భర్తకు ఇక్కడేమైనా అపకారం జరగవచ్చు. ఈ ఆలోచన వచ్చేసరికి తన భర్త పేరు చెప్పి తానెంత పొరపాటుచేసిందో తెలిసింది తులసికి ఆర్డరు చేతికి వచ్చిన తర్వాత ఏమైనా వెళ్ళకపోవడం క్రమశిక్షణా విరుద్ధం. వెళ్ళి హెడ్ క్వార్టర్సు డాక్టరుకి నచ్చచెప్పి తన భర్తను అక్కడకు తీసుకవెళ్ళవచ్చు. అది శ్రేయస్కరంగా తోచింది తులసికి.

తనకొరకు వచ్చిన కారులో హెడ్ క్వార్టర్స్‌కు వెళ్ళింది తులసి. అక్కడి డాక్టరుకు శ్రీనివాస్ విషయం తన యెడల ఆనంద్ ప్రవర్తన చెప్పింది తులసి

శ్రీనివాస్ దయార్ద్ర హృదయాన్ని. గొప్పతనాన్ని అదివరకే వినిన డాక్టరు కిదిసు శంకించాడు

అదే కారులో డాక్టరు, తులసి, సెంటర్ మేజర్ బయలుదేరి క్వార్టర్సు హాస్పిటలుకు చేరారు.

డాక్టర్ ఆనంద్ ఆపరేషన్ థియేటరు నుండి బయటకు వస్తున్నాడు స్పృహలేని స్థితిలో డాక్టరు శ్రీనివాస్‌ని స్ట్రెచరుమీద బయటకు తెచ్చారు.

శ్రీనివాస్ స్థితిని చూసేసరికి తులసి దుఃఖం పెల్లుబికింది. ఆమె కన్నీరు చెక్కిళ్ళను తడిపేసియి

"నా భర్తను బ్రతికించండి డాక్టర్" అంటూ డాక్టర్ కాళ్ళు పెనవేసుకొని రోదించింది తులసి.

"డాక్టర్ శ్రీనివాస్‌ని తిరిగి ఆపరేషన్ థియేటరులోనికి తీసుకొని వెళ్ళారు. హెడ్ క్వార్టర్సు డాక్టర్స్ డాక్టరు అనుభవశాలి. స్వయంగా అతను ఆపరేషన్ నడిపించాడు. తులసి దగ్గరనే వున్నది.

"తులసీ! నీవు నిజంగా అదృష్టవంతురాలివి. ఒక రోజు ఈ విధంగా కట్టు వుంచే శ్రీనివాస్ ఈ లోకమే వదలి ఉండేవాడు. అతని ప్రాణాలనే తీయడానికి సంకల్పించాడు నీచుడు. మనం వెంటనే తిరిగి రావడంచాలా మేలైందమ్మా! మంచివారికి ఆపద వచ్చినా మంచితనమే వారిని కాపాడుతుంది. వారం రోజులు జాగ్రత్తగా చూసుకో, నేను వచ్చి స్వయంగా కట్టువిప్పుతాను," అని చెప్పి వెళ్ళిపోయాడు డాక్టర్.

అప్పటికే అరెస్ట్ చేయబడ్డ డాక్టర్ ఆనంద్‌ను తుపాకుల మధ్యనుంచి వేరొక కారులో తీసుకువెళ్ళాడు మేజర్.

మూడవనాడు తిరిగి స్పృహలోనికి వచ్చాడు డాక్టర్ శ్రీనివాస్. అక్కడే కూర్చొని అతని నుదుటిపై చేయివేసి చూస్తున్నది తులసి. అతను కదిలాడు.

"డాక్టర్ కాఫీ త్రాగుతారా!" ప్రశ్నించింది తులసి.

"నర్స్, మీ రిక్కడ వున్నారా? నేను నిద్రమాత్రలు కాఫీలో త్రాగినట్లనిపించింది నాకు. చాలా నిద్రపోయాననుకుంటాను." అన్నాడు శ్రీనివాస్.

"డాక్టర్ రెస్ట్ తీసుకోండి ఇక్కడ చాలా గ్రంథం నడిచింది భగవంతుడు మనపాలిట వుండి రక్షించాడు. ఇంక నాల్గురోజులు నేను మీ వద్దనే వుంటాను. ఇప్పటికి మూడు రోజుల నుంచి మీకు స్పృహ లేకుండా వున్నారు" అన్నది తులసి.

"మూడు రోజుల నుండి యిక్కడే వున్నారా నర్స్! మీకు నామీద ఎందుకింత దయ ఈ ఋణం ఎలా తీర్చుకోగలనో తెలియటం లేదు" అన్నాడు శ్రీనివాస్.

తులసి కండ్లు చెమర్చినయ్.

"డాక్టర్ మీ భార్య కనిపిస్తే గుర్తించగల్గుతారాఇప్పుడు?" అడిగింది తులసి హఠాత్తుగా వచ్చిన ఈ ప్రశ్న డాక్టర్ హృదయాన్ని ఊపివేసింది అతనిభావనాతరంగం సుదూర ప్రదేశాలకు గంతులు వేసింది.

"నా కెంత అదృష్టమో నర్స్ ఆమె రూపం కండ్లు కానపోయినా నా హృదయం మీద సుస్థిరంగా నిలిచి వుంది క్షణ క్షణం ఆ మనోహర రూపాన్ని నాలో నేను చూసుకొని ఊరట చెందుతున్నాను నా ఊరట కొరకే సంభాషణ మీరు కదల్చారు. కాని నా తులసి ఇంతదూరం ఎందుకు వస్తుంది?"

"ఏమో మిమ్మల్ని వెదుక్కుంటూ రాకూడదా?" అన్నది తులసి.

"అసంభవం నర్స్! నేనంత అదృష్టవంతుణ్ణి కాదు. కాని నా దొక చిన్న కోరిక! నా కన్నుల కట్టువిప్పి నాకు చూపు వస్తే మొదట సారిగా మిమ్మల్నే చూడగోరుతున్నాను." అన్నాడు శ్రీనివాస్.

"ఎం డాక్టర్! నన్ను ప్రేమిస్తున్నారా?" తులసి కిలకిల నవ్వింది.

"నర్స్! ఆ నవ్వింది మీరేనా?" ఆత్రుతగా అడిగాడు శ్రీనివాస్.

తన నవ్వును తన భర్త యింత కాలం కాలం వరకు గుర్తుపెట్టుకున్నాడు. ఇప్పుడు గుర్తించాడు.

"క్షమించండి నర్స్! నా తులసి నవ్వినట్లున్నది. చాలాకాలానికి అంతటి ఆనందకరమైన నవ్వు విన్నాను. నే నెవర్నీ ప్రేమించగలను? నా ప్రేమ ఒకరి కొకరికే అర్పితమైపోయింది. నా తులసి నన్ను క్షమిస్తే సరి. లేకపోతే నే నీ విధంగానే మానవ సేవతో బ్రతుకుతాను నా ప్రేమలో మరొకరికి స్థానమే లేదు నర్స్! మీరు నా యందుచూపిన కరుణకు, నాకు చేసినసేవకు, తొలిసారిగా మీకు నమస్కరిద్దామని నా కోరిక." అని ఊరుకొన్నాడు శ్రీనివాస్

తులసి దుఃఖం కట్టలు త్రెంచుకున్నది. పెటచెరుగు నోటిలోవుంచుకొని ఆదుఃఖాన్ని ఆపుకుంది ఆమె.

"నా కోరిక మీకు బాధకల్గించిందా నర్స్" అన్నాడు తిరిగి శ్రీనివాస్.

"లేదు డాక్టర్! మీకన్నా చిన్నదాన్ని మీరు నాకు నమస్కరించకూడదు"

"మీ హృదయం గొప్పది. దిక్కులేని నన్ను కండ్లలో ఉంచుకొని కాపాడారు మీ ఋణాన్ని తీర్చుకోలేను."

ఏడవరోజు కట్టు విప్పారు.

విప్పేముందు నర్స్ అతనికి చేసిన ఉపకారాన్ని, డాక్టర్ ఆనంద్ దుశ్చర్యలను తెలిపాడు డాక్టర్. ఆమె నర్స్‌కాదనీ ఆమె కూడా మనవంటి హోదా కల్గిన డాక్టరేననీ తెలిపాడు కట్టు విప్పుతూ

"డాక్టర్ ఆమెను పిలవండి"

"నేను మిమ్మల్నివదలివెళ్ళనులే డాక్టర్' అన్నది తులసి.

శ్రీనివాస్ కండ్లు తెరచి వెలుగు చూసి కన్నులు మూసుకొన్నాడు తిరిగి కొద్ది క్షణాలకు కండ్లు తెరిచాడు చూసి చూసి తులసిని గుర్తుపట్టాడు.

"తులసీ!" అన్నాడు శ్రీనివాస్

అతని పాదాలమీద వాలిపోయిందితులసి

వారిరువురినీ ఆ గదిలో వదలి వెళ్ళిపోయాడు డాక్టర్.

శ్రీనివాస్ హృదయంలో నిర్వాణాపస్థలో నున్న ప్రేమజ్యోతి అనంత కాంతులతో వెల్గింది.

"ఇకనన్ను వదలి వెళ్ళకు తులసీ! నీ సేవతో నా పాపానికి ప్రాయశ్చిత్తం చేస్తుకొంటాను" అని అంటున్న తనభర్త నోటిని తన చేతితో మూసింది తులసి. తన కౌగిలిలో బంధించాడు ఆమెను శ్రీనివాస్.

సీమోల్లంఘన జరిపిన ఆ యుద్ధాన్ని ఆపివేసినట్లు ఉభయ దేశాలు ప్రకటించాయి.

తులసి భర్తతో విజయోత్సాహంతో తన యింటికి బయలు దేరింది సెలవు మీద.